

వేసవిలో కార్మికుల రక్షణకు చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు :ఎండలు తీవ్రమవుతున్న దష్ట్యా వివిధ రంగాల్లో పనిచేసే కార్మికుల శ్రేయస్సును దష్టిలో ఉంచుకుని అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఒ. ఆనంద్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో వేసవి తీవ్రత దష్ట్యా వివిధ ఇంజనీరింగ్ శాఖలు, డ్వామా అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజలను ఎండ వేడి ప్రభావం నుంచి రక్షించేందుకు అన్ని ముఖ్యమైన చర్యలు తీసుకోవాలన్నారు. కూలీలు పనిచేసే ప్రదేశంలో తాగునీటి సౌకర్యం కల్పించాలని, ఉచిత నీటి కియోస్కు ఏర్పాటు చేయాలన్నారు. ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ వెంకట రమణ, డి ఆర్ ఒ ఉదయ భాస్కర్ రావు, డ్వామా పిడి గంగా భవాని, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ ఓ ఆనంద్

మా భూములు లాక్కోవద్దు..

ప్రజాశక్తి - నెల్లూరు

కావలి మండలం ఆనిమడుగు, మొండి దిన్ని పాలెం, కట్టకిందపాలెం, బైనేటి పాలెం, ఆకుతోట, గ్రామాలలోని రైతులు, వ్యవసాయ కార్మికులు, గీతకార్మికులు, గ్రామాలలోని ప్రజల అభిప్రాయాలు తీసుకోకుండా భూములు లాక్కోవాలని 91 డిక్లరేషన్ ప్రకటించడంపై ఆగ్రహించి కావలి ఆర్డీఓ ఆఫీసు వద్ద ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఆర్డీఓ కార్యాలయాన్ని ప్రజలు, స్థానిక రైతులు ముట్టడించి అధికారులు కార్యాలయం వీడి బయటకు వచ్చి తమ సమస్యకు పరిష్కారం చెప్పే వరకు వెళ్లేది లేదంటూ ఎర్రటి ఎండను సైతం లెక్కచేయకుండా భైఠాయించి నిరసన, నినాదాలు చేశారు. ఆర్డీఓ బయటకు వచ్చి సమాధానం ఇస్తూ ఈ సమస్య మా పరిధిలోకి కాదని ఈ విషయాలు కలెక్టర్కు తెలియజేసి సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఈసందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కావలికి కూత వేటు దూరంలోని గ్రామాలలో సంవత్సరానికి మూడు పంటలు పండే భూములపై 1200 కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయన్నారు. 400 కల్లుగీత కుటుంబాలు,300 మంది పాడిపై ఆధారపడి జీవించే కుటుంబాలున్నాయన్నారు. సారవంతమైన భూములు ప్రభుత్వం బలవంతంగా లాక్కొని రైతుల కడుపు కొట్టడం బాధాకరమని అన్నారు. 2013 భూసేకరణ చట్టప్రకారం బహుళ పంటలు పండే భూములు తీసుకోకూడదని, గ్రామ సభలో పెట్టి ప్రజాభిప్రాయ సేకరణ తీసుకోవాలని, 80 శాతం ఆమోదం పొందాలని, చట్టంలోని అధికారులు ఆ చట్టాన్ని తుంగలో తొక్కి ప్రజలకు ఎలాంటి సమాచారం లేకుండా ప్రజలకు సంబంధం లేని పత్రికల్లో ప్రకటనలు ఇచ్చి భూములు లాక్కోవాలని చూడటం బాధాకరమన్నారు. వచ్చిన ఫ్యాక్టరీలు పాడిపంటలతో కళకళలాడుతున్న గ్రామాలను పారిశ్రామికవేత్తల లాభాల కోసం భూములు లాక్కొని రైతులు, వ్యవసాయ కార్మికులు, గీత కార్మికులు కడుపు కొట్టడం దుర్మార్గమన్నారు. ఈ భూ సేకరణ ఉపసంహరించుకోకపోతే మార్చి 25 తర్వాత నుండి ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మంగళ పుల్లయ్య, జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమరాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు తాళ్లూరు మాల్యాద్రి, మండల కార్యదర్శి రాధాకృష్ణయ్య, రైతు సంఘం నాయకులు గడ్డం మాల్యాద్రి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తుమ్మల వెంకయ్య, రైతులు గుడిపల్లి వెంకట్రావు, తుళ్లూరు వెంకట్రావు, కె. వెంకట్రావు, ఉప్పల సురేష్, ఉప్పల వెంకట రమణయ్య, రేపాల జయరామిరెడ్డి, రాంప్రసాద్ బొమ్మిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి గ్రామాల్లోని రైతులు వ్యవసాయ కార్మికులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వ్య. కా.స రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు

నూతన విద్యుత్ ఫీడర్ ప్రారంభం

ప్రజాశక్తి-నెల్లూరు :బి.వి.నగర్ సెక్షన్ లో పెరుగుతున్న షాపింగ్ కాంప్లెక్స్ ల దష్ట్యా గహ వినియోగదారులకు లో ఓల్టేజీ సమస్య రాకుండా ఉండేదుకు కొత్త ఫీడర్ బ్రేకర్ ను విద్యుత్తు శాఖ అధికారులు ఏర్పాటు చేశారు. గతంలో ఉనటువంటి వేంకటాద్రి ఫీడర్ ను వేరు చేసి కొత్తగా అన్నమయ్య ఫీడర్ బ్రేకర్ ను ఏర్పాటు చేశారు. నూతనంగా ఏర్పాటు చేసిన ఫీడర్ బ్రేకర్ ను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నెల్లూరు టౌన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మస్నెపల్లి శ్రీధర్ స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు.

నిరుద్యోగ భృతి చెల్లించాలి

ప్రజాశక్తి-నెల్లూరు :నిరుద్యోగ యువతకు బాకాయిపడ్డ 33000 భృతి చెల్లించాలని, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించకపోతే ... నిరుద్యోగ భృతి ఇవ్వకపోతే వదలి నిరసిస్తూ ఎఐవైఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ మున్న మాట్లాడారు.ఎఐవైఎఫ్ నాయకులు షేక్ గౌస్ బాషా సర్దార్ అన్వర్ బాబయ్య ముత్యాలు వెంకటేశులు అశోక్ షబ్బీర్ రియాజ్ ఖాదర్ ఉన్నారు.

డ్రైనేజీ పనులు పూర్తి

నెల్లూరు:నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ వారాంతపు సమీక్ష సమావేశంలో భాగంగా కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్లో సోమవారం ఇంజనీరింగ్, హౌసింగ్, టిడ్కో విభాగాల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఎమినిటీస్ కార్యదర్శులు చర్యలు చేపట్టాలని ఆదేశాలు ఇచ్చారు. అదనపు కమిషనర్ వై. ఓ. నందన్, ఎస్.ఈ రామ్ మోహన్ రావు, హౌసింగ్ పీడీ వేణుగోపాలరావు పాల్గొన్నారు.

రిటర్నింగ్ అధికారి నుంచి ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న బీద రవిచంద్ర

'బీద'కు ధ్రువీకరణ పత్రం అందజేత

ఎంఎల్సిగా ఏకగ్రీవంగా ఎన్నిక

ప్రజాశక్తి -నెల్లూరు

ఏపి రాష్ట్ర శాసనసభ్యుల కోటాలో శాసనమండలి సభ్యులు గా నామినేషన్ దాఖలు చేసిన టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర గెలుపు ఏకగ్రీవమైనట్లు ధ్రువీకరిస్తూ శాసన మండలి ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి వనితా రాణి అసెంబ్లీలో డిక్లరేషన్ పత్రం ఫాం ను బీద రవిచంద్రకు అందజేశారు. ఈ సందర్భంగా బీద రవిచంద్ర మాట్లాడుతూ సిఎం నారా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్కు, రాష్ట్ర ప్రభుత్వ నాయకత్వానికి కతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే కంచర్ల శ్రీకాంత్ , ఎమ్మెల్యే దువ్వారపు రామారావు , గూడూరు, సూళ్లూరుపేట ఎంఎల్ఏలు పాశం సునీల్ కుమార్, నెలవల విజయశ్రీ ఉన్నారు.

సూచనలు చేయండి : కమిషనర్

ప్రజాశక్తి-నెల్లూరు :ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నగర నియోజకవర్గం 117-నెల్లూరు సిటి పరిధిలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల నుంచి విలువైన సూచనలను ఆహ్వానిస్తున్నామని ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి సూర్య తేజ తెలిపారు. కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ.ఆర్.ఓ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి సూచనల మేరకు రాజకీయ పార్టీల ప్రతినిధులతో చర్చించి వివిధ అంశాలపై తగు చర్యలు తీసుకోవడానికి ఈరోజు సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. కాంగ్రెస్ నుంచి సిహెచ్ ధనుంజయ్, టిడిపి నుంచి చాట్ల నరసింహారావు, ఎస్ కే. ఇంతియాజ్, మామిడాల మధు, యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ నుంచి ఎన్ ప్రవీణ్ కుమార్, జనసేన పార్టీ నుంచి ఎస్.కె ఆలియా, ఎస్ అజయ్ బాబు, ఎం. హైమావతి, భారతీయ జనతా పార్టీ నుంచి టి. నవీన్ కుమార్, ఎం. రాజేష్, కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా నుంచి కత్తి శ్రీనివాసులు, బహుజన సమాజ్ పార్టీ నుంచి బి. శ్రీరామ్ ఉన్నారు.

రాజకీయ పార్టీల ప్రతినిధులతో చర్చిస్తున్న కమిషనర్

నీలాంబరి బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి - లింగసముద్రం :మండలంలోని పెద్దపవని, లింగసముద్రం అంగన్వాడీ సెక్టార్లకు సూపర్వైజర్గా నీలాంబరి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న సూపర్వైజర్ రాధా ఇటీవల ఉద్యోగ విరమణ చేయడంతో అప్పటినుండి సూపర్వైజర్ పోస్ట్ ఖాళీగా ఉంది. గుడ్లూరు మండలంలో సూపర్వైజర్గా పని చేస్తున్న నీలాంబరిని బదిలీపై లింగసముద్రం మండలంలో ఉన్న పెద్దపవని, లింగసముద్రం రెండు సెక్టార్లకు సూపర్వైజర్గా నియమించారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో మండల పరిషత్ అభివద్ధి అధికారి కట్టా శ్రీనివాసులును కలిసి కలిసి తన నియామకం గురించి వివరించారు.

సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు :స్థానిక టిడిపి కార్యాలయంలో ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కందుకూరు నియోజకవర్గంలో వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న 24 మంది పేదలకు సిఎం సహాయ నిధి ద్వారా రూ. 19,41, 839 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల పాలిట వరం ముఖ్యమంత్రి సహాయ నిధి అని పేర్కొన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు, మాదాల లక్ష్మీ నరసింహం, కందుకూరు పట్టణ పార్టీ మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, చిలకపాటి మధుబాబు, బెజవాడ ప్రసాద్, కూనం నరేంద్ర ఉన్నారు.

సిఎం సహాయ నిధి చెక్కులు అందజేస్తున్న ఎంఎల్ఎ ఇంటూరి

ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరులోని శ్రీ గాయత్రి విద్యా పరిషత్ డిగ్రీ కళాశాలలో వార్షికోత్సవ వేడుకలు సోమవారం నిర్వహించారు. విద్యార్థులు కేరింతల మధ్య నూతన ఉత్సాహంతో సంబరాలు మిన్నంటాయి. శ్రీ గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ సిహెచ్ రామకష్ణారావు మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు రానున్న మూడు నెలల్లో తమ చదువులు పూర్తిచేసుకుని క్యాంపస్ ప్లేస్మెంట్ తో ఉద్యోగ అవకాశంతో సమాజంలోకి అడుగు పెట్టాలని ఆకాంక్షించారు. ముఖ్య అతిథులుగా కందుకూరు ఎస్బిఐ రీజినల్ ఆఫీసు మేనేజర్ సురేష్ కుమార్ , వేణు , వ్యాపారవేత్త కొంజేటి ప్రసాద్ పాల్గొని విద్యార్థుల మంచి క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలను అధిరోదించాలని కోరారు. ఉత్తమ మార్కులకు గాను బహుమతులను అందజేశారు. విద్యా సంస్థల డైరెక్టర్ సిహెచ్. భరద్వాజ్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పోలిశెట్టి గీతా శ్రీనివాసరావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్వి ఉషా చంద్రిక, వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు ఉన్నారు.

రవ్వా శ్రీనివాసులకు జాతీయ పురస్కారం

ప్రజాశక్తి-కందుకూరు : గుంటూరు జిల్లా పొన్నూరులో సోమవారం కిరాణా మర్చంట్ అసోసియేషన్ హాలులో మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ 9వ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో నాలుగు రాష్ట్రాల్లో నిస్వార్థంగా సమాజానికి సేవలు అందిస్తున్న సేవకులను గుర్తించి అవార్డులతో సన్మానించారు.కందుకూరు పట్టణానికి చెందిన శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ రవ్వా శ్రీనివాసులు ముఖ్య అతిథులు చేతుల మీదుగా చత్రపతి శివాజీ మహారాజ్ జాతీయ ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు. అవార్డు గ్రహీత రవ్వా శ్రీనివాసులు మాట్లాడుతూ నేను చేస్తున్న వివిధ రకాల సేవా కార్యక్రమాలను గుర్తించి నన్ను ఎంపిక చేసిన తిరుమలశెట్టి ఉమాశంకర్కి కతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డు రావడానికి ముఖ్య కారణం గత 17 ఏళ్లుగా విజయవాడ, కందుకూరు పట్టణ పరిసర ప్రాంతాల్లోని పేదలకు, అనాథ వద్ధులకు నిత్యావసర సరుకులు అందించడం, నిరంతరం నిరుపేదలకు, మతిస్థిమితం లేనివారికి, నిరాశ్రయులకు ఆహారం పంపిణీ, కొన్ని అనాథ మానసిక వద్ధాశ్రమాలకు తమ వంతు అందించిన సేవలకు గుర్తింపు వచ్చిందన్నారు. పలువురు రవ్వా శ్రీనివాసులకు అభినందనలు తెలిపారు.

పురస్కారం అందుకుంటున్న రవ్వా శ్రీనివాసులు

25న జాబ్ మేళా

ప్రజాశక్తి-కందుకూరు : టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆ కళాశాల, ఆంధ్రప్రదేశ్ నైపుణ్య అభివద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో ఈనెల 25న జాబ్ మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎం రవి కుమార్ తెలిపారు. నిరుద్యోగులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవి కుమార్, డి ఎస్ డి ఓ ఎస్ కే .అబ్దుల్ ఖయ్యూం, కందుకూరు కోఆర్డినేటర్ ఇమ్రాజ్, కళాశాల జే కే సి కోఆర్డినేటర్ డాక్టర్ పి. రాజగోపాల్ తెలిపారు.వివరాలకు 9848050543, 9381455688, 9988853335, 8790118349,8790117279 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

వ్యర్థాలు వేస్తే చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు : ఖాళీ స్థలాలు, బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు వేసే వారిని గుర్తించి జరిమానాలు విధించాలని నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ అధికారులను ఆదేశించారు. పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 20 వ డివిజన్ హనుమాన్ జంక్షన్, స్నేహ నగర్, అక్షయ గార్డెన్, వనంతోపు తదితర ప్రాంతాలలో కమిషనర్ సోమవారం పర్యటించారు. నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్ మోహన్ రావు, ఈ.ఈ శేషగిరిరావు, వెటర్నరీ వైద్యులు డాక్టర్ మదన్ మోహన్, రెవెన్యూ అధికారి ఇనాయతుల్లా, సర్వేయర్ కామేశ్వర రావు ఉన్నారు.

ప్లాస్టిక్ విక్రయాలపై చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు :రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నగరపాలక సంస్థ పరిధిలో 120 మైక్రోన్లకన్నా తక్కువ స్థాయి గల సింగల్ యూజ్డ్ ప్లాస్టిక్ ఉత్పత్తుల తయారీ, రవాణా, విక్రయం తదితరాలను నిషేధిస్తున్నట్లు కమిషనర్ సూర్య తేజ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభాగం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. కమిషనర్ సూర్య తేజ పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు.

ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేసేందుకు మరింత విస్తత స్థాయిలో ఏర్పాట్లు చేసినట్లు జాయింట్ కలెక్టర్ కార్తీక్ చెప్పారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్లోని ఎస్ఆర్ శంకరన్ వీసీ హాలులో ధాన్యం సేకరణపై జేసీ విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏర్పాటుచేసిన 300 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటివరకు సుమారు 11వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు చెప్పారు. అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో టెక్నికల్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్, హెల్పర్లను ఏర్పాటుచేసినట్లు చెప్పారు. జిల్లా, మండల, గ్రామస్థాయిలో అధికారులు కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేస్తూ అన్ని ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారన్నారు. మద్దతు ధరకే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, ఎవరైనా రైతులను ప్రలోభపెట్టి తక్కువ ధరకు కొనుగోలు చేస్తే వారిపై కేసులు కూడా నమోదు చేస్తున్నామని చెప్పారు. కొనుగోళ్లకు సంబంధించి రైతులకు ఇబ్బందులు ఉండకూడదని మిల్లర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చి అమలు చేసేందుకు నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. జిల్లా పౌర సరఫరాల అధికారి అంకయ్య, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ అర్జున్రావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ కార్తీక్

ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలకు జాప్యం లేకుండా పరిష్క రించాలని కలెక్టర్ ఆనంద్ అధి కారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్తో పాటు డిఆర్వో ఉదయభాస్కర్రావు, డ్వామా పీడీ గంగాభవాని, డిపివో శ్రీధర్రెడ్డి, జడ్పీ డిప్యూటీ సిఇవో మోహన్రావు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. జిల్లాలో రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు.

అర్జీదారులకు భోజనం

ప్రతిసోమవారం సుదూర ప్రాంతాల నుంచి కలెక్టరేట్కు వస్తున్న అర్జీదారులకు మధ్యాహ్నం భోజన సౌకర్యం కల్పించడం పట్ల విశేష స్పందన లభిస్తోంది. అర్జీదారులకు మధ్యాహ్నం భోజనం అందించాలని రాష్ట్రప్రభుత్వం ఆదేశాలు జారీ చేయగా గతవారం నుంచి జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. అన్న క్యాంటీలకు భోజనం అందించే సుభోజన వారు మంచి రుచికరమైన భోజనాన్ని అర్జీదార్లకు అందించారు.

రైతుల సమస్యలు పరిష్కరించాలి

జిల్లాలో ధాన్యం ధరలు రోజురోజుకి తగ్గిపోతున్నాయని, దీంతో రైతులు చాలా నష్టపోతున్నారని, వెంటనే రైతులను ఆదుకునేందుకు చర్యలు చేపట్టాలని అఖిలపక్ష రైతు సంఘం నేతలు జిల్లా కలెక్టర్కు ఆనంద్కు వినతిపత్రం అందజేశారు. మిల్లర్లు పుట్టికి రూ.16500 మాత్రమే ఇస్తున్నారని, తేమశాతం పేరుతో 70కిలోల ధాన్యాన్ని తీసుకుంటున్నారని కలెక్టర్ దష్టికి తీసుకొచ్చారు. గత వారం రోజులుగా 20వేల రైతులు ఆరబోసుకుని వున్నారని, గోతాలు లేనందున ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు.

మాజీ సైనికుల భూములను పరిరక్షించాలి

జిల్లాలో మాజీ సైనికులకు ప్రభుత్వం కేటాయించిన భూములను కొంతమంది ఆక్రమించి మాజీ సైనికులను ఇబ్బందులు పెడుతు న్నట్లు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు మహబూబ్ కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు. మొత్తం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 303 అర్జీలను ప్రజలు అందజేశారు.

ఎస్పి కార్యాలయంలో..

ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహించిన 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానిక 75 ఫిర్యాదులు స్వీకరించామని, వీటన్నింటిపై విచారణ చేపట్టి చట్టపరమైన న్యాయం చేస్తామని బాధితులకు ఎస్పి జి.కృష్ణకాంత్ హామీ ఇచ్చారు. సోమవారం నిర్వహించిన 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

ఎస్పి కార్యాలయంలో అర్జీలు స్వీకరిస్తున్న ఎస్పి

కందుకూరు తహశీల్దార్గా లావణ్య

ప్రజాశక్తి - కందుకూరు :రెవెన్యూ శాఖలో భూ సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కషి చేస్తానని కందుకూరు తహశీల్దార్ వి లావణ్య పేర్కొన్నారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఆమె కందుకూరు తహశీల్దార్ గా బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఉలవపాడు తహశీల్దార్ గా పనిచేస్తున్న లావణ్యను కందుకూరు తహశీల్దార్ గా నియమించారు. కందుకూరు లో తహశీల్దార్ గా పని చేస్తున్న సయ్యద్ ఇక్బాల్ ను సబ్ కలెక్టర్ పరిపాలన అధికారిగా బదిలీ చేశారు. ఈ నేపథ్యంలో లావణ్య ను కందుకూరు తహశీల్దార్ గా బదిలీ చేస్తూకలెక్టర్ ఓ ఆనంద్ ఉత్తర్వులు జారీ చేశారు.

లావణ్య.. తహశీల్దార్

శిథిలావస్థలో ప్రభుత్వ కార్యాలయాలు

పందులకు ఆవాసంగా మారిన వైనం - సిపిఎం ప్రజా చైతన్య యాత్రలో వెలుగులోకి..

ప్రజాశక్తి గుడ్లూరు రూరల్

మండలంలో సమస్యలు తిష్టవేశాయి. గుడ్లూరు మండల కేంద్రంలో నిరుపయోగంగా ఉన్న, సచివాలయం 1, ఆర్.బి.కె కేంద్రం, అసంపూర్తిగా ఉన్న కారణంగా అవి పందులకు ఆవాసంగా మారాయి. సిపిఎం ప్రజా చైతన్య యాత్రలో భాగంగా సిపిఎం బృందం సోమవారం వాటిని పరిశీలించింది. ఈ సందర్భంగా అక్కడ నెలకొన్న సమస్యలు వెలుగుచూశాయి. ప్రభుత్వ బాలుర హాస్టల్ పక్కనే ప్రభుత్వ ఆసుపత్రి, నిత్యం ప్రజలు తిరుగుతూ ఉంటా. అయితే పందులు అక్కడ ఆవాసం ఏర్పాటు చేసుకుని ఉండటం వల్ల దుర్గంధం వెదజల్లుతుంది. ప్రజలు రోగాల భారినపడే అవకాశముంది. గుడ్లూరు గ్రామంలో సైడ్ కాలవలు లేని కారణంగా నీరు చేరి దోమల ఉధృతి పెరిగింది. ఒక పక్క పందుల కారణంగా దుర్గంధం, మరో పక్క దోమల కారణంగా ప్రజలు జ్వరాల భారినపడుతున్నారు. దీంతో ఆస్పత్రి పాలవుతున్నారు.

భవనాలు పరిశీలిస్తున్న నాయకులు

ప్రభుత్వ భవన నిర్మాణాలను పూర్తి చేయాలి

ఈ నేపథ్యంలో వెంటనే అసంపూర్తిగా నిలిచిన సచివాలయం 1, ఆర్బికె కేంద్రాలను పూర్తి చేసి, ఉపయోగంలోకి తీసుకురావాలని సిపిఎం గుడ్లూరు ఏరియా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. రోగాల భారిన పడకుండా బ్లీచింగ్, దోమల ఫ్లాగింగ్ చేపట్టాలని ప్రభుత్వాన్ని సిపిఎం డిమాండ్ చేస్తుంది. రూ. 30 కోట్లతో రాళ్లపాడు ప్రాజెక్టు నుంచి నీటి సరఫరా పథకం ఏర్పాటు చేసినా తాగడానికి వీలు లేకుండా, వాడుకోడానికి మాత్రమే మూడు రోజులకు ఒకసారి నీరు రావడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం బృందం పేర్కొంది. గతంలో లోతుగుంట ప్రాజెక్టు 30 లక్షలు ఖర్చుపెట్టారు. ఏనుగుల బరువు రక్షిత పథకం 30 లక్షలతో ఖర్చు చేశారు. కొన్ని రోజులు నీరు బాగానే వచ్చింది. ప్రస్తుతం అవి నిరుపయోగంగా ఉన్నాయి. రూ. కోట్ల ఖర్చుపెట్టిన ప్రజలకి ఉపయోగపడకుండా కాంట్రాక్టర్లకు ఉపయోగపడే పద్ధతుల్లో ఉన్నాయని సిపిఎం బృందం విమర్శించింది. గుడ్లూరు గ్రామంలో ప్రతిరోజు మంచి నీటిని సరఫరా చేసి ప్రజల దాహార్తినితీర్చాలని, దీనికి స్థానికఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు చొరవ చూపి పేదల నివాస ప్రాంతాల్లో ఎస్సి, ఎస్టి, బిసి పేటలలో ప్రభుత్వం ఆర్వోప్లాంట్స్ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని సిపిఎం విజ్ఞప్తి చేస్తుంది ప్రజా చైతన్య యాత్ర బృందంలో సిపిఎం గుడ్లూరు ఏరియా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు, ఎం జాలయ్య, సిపిఎం శాఖా కార్యదర్శులు, కొట్టే వెంకయ్య, గుత్తి మల్లికార్జున, దా మా కష్ణయ్య, సుంకర విజయలక్ష్మి, కొప్పోలు నారాయణ, ఎస్ కే ఖాదర్బాషా, నేలటూరి తిరుపాలు పాల్గొన్నారు.

వ్యవసాయ ఉత్పత్తులను పెంచాలి

ప్రజాశక్తి- కందుకూరు : ఆరోగ్యమే మహాభాగ్యం నానుడికి వాస్తవికత చెంతకు తేవాలంటే సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల వినియోగాన్ని పెంచాలని రైతు నేస్తం మ్యాగజైన్ ఎడిటర్, ఫౌండేషన్ చైర్మన్ పద్మశ్రీ వెంకటేశ్వరరావు ఉద్బోధించారు. గుంటూరు జిల్లా వట్టి చెరుకూరు మండలంలోని కొర్నెపాడు గ్రామంలో రైతు నేస్తం ఫౌండేషన్ ఆవరణలో సేంద్రీయ పంటల సాగు, ఉత్పత్తులను పరిశీలించేందుకు సోమవారం ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థినులు వెళ్లారు. ప్రాంగణంలోని మీటింగ్ హాలులో ఆయన విద్యార్థులతో సమావేశమయ్యారు. సేంద్రియ ఉత్పత్తుల పట్ల సామాన్య ప్రజానీకం అవగాహన పెంచుకునేందుకు విద్యార్థులు కషి చేయాలని ఆయన హితవు చెప్పారు. రైతు నేస్తం ఫౌండేషన్లో వందలాది ఎకరాలలో రసాయన ఎరువులు క్రిమిసంహారక మందులు వాడకుండా ఉత్పత్తి చేస్తున్న వివిధ రకాల పంటలను ఆయన సహచరులు విద్యార్థులకు వివరిం చారు. ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ ఆర్ అండ్ డి డీన్ డాక్టర్ ఎం లక్ష్మణరావు, అకడమిక్ ఇంన్ చార్జ్ ఎస్.ఎన్ మీరవలి, బాలికల ప్రతినిధి యు.చందన పాల్గొన్నారు.

18న డిఇ కార్యాలయం వద్ద నిరసన

ప్రజాశక్తి-కందుకూరు :ఈనెల 18న పట్టణంలోని విద్యుత్ డిఈ కార్యాలయం వద్ద నిరసన చేపట్టనున్నట్లు ఎఐటియుసి అనుబంధ ఆంధ్రప్రదేశ్ విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ నాయకులు తెలిపారు. కందుకూరు కోటారెడ్డి భవనంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు..సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు, ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి వై.ఆనందమోహన్, ఏఐటీయూసీ అనుబంధ ఏపీ విద్యుత్ మీటర్స్ రీడర్స్ యూనియన్ ఉమ్మడి ప్రకాశం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాల్యాద్రి ఉన్నారు.

సమస్యలను పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పురపాలకసంఘం కార్యాలయములో సోమవారం నిర్వహించిన ప్రజాఫిర్యాదులు, డయల్ యువర్ కమిషనరు కార్యక్రమాము ద్వారా 15 ఆర్జీలు వచ్చినట్లు మునిసిపల్ కమీషనరు కె. అనుష తెలిపారు. అందరు సెక్షన్ హెడ్స్ పాల్గొన్నారు. ప్రజా పిర్యాదుల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా మునిసిపల్ కమీషనరు కె. అనుష పట్టణ ప్రజలను కోరారు. ఫిర్యాదులను 9177700267 నెంబర్కు తెలపాలన్నారు.

పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి-కందుకూరు : పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని పెన్షనర్ల సంఘం గౌరవాధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెన్షనర్ల రాష్ట్ర సంఘం పిలుపుమేరకు కందుకూరు పెన్షనర్లు అందరూ తాసిల్దార్ లావణ్య ను కలసి సమస్యల పరిష్కారం మీద విజ్ఞాపన పత్రం సోమవారం అందజేశారు. విశ్రాంత ఉద్యోగులు చిమ్మిరి నరసింహం, ఇంటూరి మాల్యాద్రి, చెన్నయ్య, శ్రీను, బషీర్, నజీర్, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



బాలికా సదన్లో విద్యార్థుల వెట్టిచాకిరి

ప్రజాశక్తి-కందుకూరు : ఆ చిన్నారులు నిరుపేదలు.. ప్రయివేటు పాఠశాలల్లో వారిని చదివించి గొప్ప వారిని చేయడం ఆ పేద తల్లిదండ్రులకు ఆర్థిక స్తోమత లేదు. దీంతో పట్టణంలోని మారెమ్మ మిట్ట వద్ద ఉన్న ప్రభుత్వ బాలిక సదన్ (బాలికల హాస్టల్)లో చేర్పించారు. ఆ ఆడపిల్లలందరూ నిరుపేద కుటుంబాలకు చెందినవారే. తమ ఆడబిడ్డలను చదివించుకోవడానికి హాస్టల్లో చేర్పిస్తే వారు వెట్టిచాకిరి చేయాల్సి వస్తుంది. ఇదితెలిసిన తల్లితండ్రుల లభోదిబోఅంటున్నారు. బాలిక సదన్లో ఉన్న చిన్నారి విద్యార్థులు అందరూ ఎట్టిచాకిరిచేస్తు ఎవరికి చెప్పుకోలేక మిన్నకుండిపోతున్నారు. హాస్టళ్లను చీపర్లతో చిమ్మడం, బాత్ రూమ్లు కడగడం వంటివి కనిపిం చాయి. ఐ సి డి ఎస్ పర్యవేక్షణలో నడుస్తున్న ఈ హాస్టల్లో విద్యార్థులు చీపుర్లు పట్టి కనిపించడంపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. బాలిక సదన్ను పర్యవేక్షించాల్సిన ఐసిడిఎస్ సిబ్బంది సక్రమంగా పర్యవేక్షించకపోవడం వల్లనే ఇక్కడ ఈ పరిస్థితి దాపురించిందనే విమర్శలు ఉన్నాయి. బలికా సదన్లో పేద విద్యార్థులకు నాణ్యమైన చదువుతోపాటు, నాణ్యమైన ఆహారాన్ని కూడా అందించాల్సిన అవసరముంది. బాలిక సదన్ నిర్వహణను చక్క పెట్టాల్సిన అవసరముంది.

మరుగుదొడ్డి కడుగుతున్న హాస్టల్ విద్యార్థి

ప్రకృతి వనరులపై వైసిపి దోపిడీ

ప్రజాశక్తి-జలదంకి
లిక్కర్ మాఫియా, ప్రకృతి వనరుల దోపిడీ గత వైసిపి ప్రభుత్వానిదే అని కమ్మవారిపాలెం టిడిపి నాయకులు కరియావుల అప్పలనాయుడు ఆరోపిం చారు. ఉదయగిరి ఎంఎల్ఎ కాకర్ల సురేష్ నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే, వైసిపి నేతలు కాకర్లపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. కోట్లాది రూపాయలు ఉదయగిరి నియోజకవర్గ నిరుపేదలకు, అభాగ్యులకు కాకర్ల సురేష్ సొంత నిధులను విద్య వైద్యం కోసం వెచ్చిస్తే, మూడున్నర కోట్ల అగ్రిగోల్డ్ జామాయిల్ దోచుకున్నారని కాకర్లపై వైసిపి నేతలు చేస్తున్న ఆరోపణలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. సోమవారం కమ్మవారిపాలెం గ్రామంలోని అప్పలనాయుడు గృహంలో విలేకరుల సమావేశం మండల నేతలతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకాని గోవర్ధన్ రెడ్డి మంత్రిగా జిల్లాకు చేసిందేమీ లేదని, కావలి కాలువకు ఎలాంటి నిధులు ఇవ్వలేదన్నారు. కాకర్ల సురేష్ ఉదయగిరి ఎంఎల్ఎ కావలి కాలువ అభివృద్ధి కోసం ఎంతో చేశారన్నారు. ప్రస్తుత కావలి, ఉదయగిరి ఎంఎల్ఎల సహకారంతో కావలి కాలువ అభివృద్ధి జరిగిందన్నారు. గత ఐదేళ్ల పాలనలో వైసిపి కావలి కాలువకు ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదన్నారు. 8నెలల టిడిపి పాలనలో ఉదయగిరి నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధికి నోచుకుంటుందని, ఇది చూసి ఓర్వలేక కావాలనే ఎంఎల్ఎ కాకర్లపై వైసిపి నేతలు ఆరోపణలు చేస్తున్నారన్నారు. మండల అధ్యక్షుడు పులిగుండు మదుమోహన్ రెడ్డి మాట్లాడుతూ వైసిపి ఉనికి కోసమే ఎంఎల్ఎ కాకర్ల సురేష్‌పై ఆ పార్టీ నేతలు ఆరోపణలు చేస్తున్నారని, మరోక్కసారి ఉదయగిరి నియోజకవర్గంలో కాకర్లపై పెన్‌మీటర్ పెట్టి ఆరోపణలు చేస్తే నియోజకవర్గ కార్యకర్తలతో కలిసి తగిన బుద్ధి చెబుతామన్నారు. నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు పూనూరు భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యావంతునిగా, సౌమ్యునిగా మంచిపేరు తెచ్చుకున్న కాకర్ల సురేష్‌పై కాకాని ఆరోపణలు చేయడం సరికాదన్నారు. నియోజకవర్గ సమస్యలు అసెంబ్లీలో తెలియజేసిన ఘనత కాకర్లకే దక్కిందన్నారు. రేపో.. మాపో.. లింగం దేవి కావలదేవు ప్రాజెక్టు వ్యవసాయ కూలీల పాలనవల వస్తుందని, ఈ ఘనత కాకర్ల సురేష్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు ఒంటేరు జయ చంద్రారెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షులు మునగాల తిరుమలరెడ్డి, నాయకులు మండపల్లి మాల్యాద్రి, జాజుల శివరామయ్య, ఉప్పు రవీంద్ర బాబు, గడ్డ బ్రహ్మయ్య, గిరి, తిరుపాలు, మాదిరెడ్డి సుబ్బారెడ్డి, శ్రీనివాసులు, కడియాల శ్రీహరి, కమ్మవారిపాలెం రైతులు, తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీలో గళమెత్తిన ఎంఎల్ఎ

ప్రజాశక్తి-బిట్రగుంట : అసెంబ్లీలో మరోసారి ప్రజల పక్షాన కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి గళం విప్పారు. స్వర్ణాంధ్ర - 2047పై సోమవారం అసెంబ్లీలో జరిగిన చర్చలో కావలి ఎంఎల్ఎ మాట్లాడుతూ కాకుండా ప్రభుత్వానికి కొన్ని సూచనలు కూడా చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ నవ్య ఆంధ్ర అనేది చంద్రబాబు నాయుడు కల అని, ఆయన ఆధ్వర్యంలో 2047లో మన రాష్ట్రం వికసిత, స్వర్ణాంధ్రప్రదేశ్‌గా, దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా రూపుదిద్దుకోవడం ఖాయమన్నారు. ఆశతో ఉన్న వారికి అధికారం ఇస్తే జగన్మోహన్ రెడ్డి లాగా దోచుకుంటారని, అదే ఆశయంతో ఉన్నవారికి అధికారం అప్పగిస్తే చంద్రబాబు నాయుడు లాగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపు నడిపిస్తారని వ్యాఖ్యానించారు. ఎటువంటి విజన్ లేని దానిలో నడపడం కాకుండా, కొత్తదారులు సృష్టించి ప్రజలను అటువైపు నడిపించడమే చంద్రబాబు నాయుడుకు ఉన్న గొప్ప నాయకత్వ లక్షణం అని తెలిపారు. ప్రభుత్వానికి మెరుగైన సూచన చేస్తూ తల్లి గర్భంలో బిడ్డ పుట్టినప్పటి నుండి అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇతర మౌలిక వసతుల కోసం ఒక్కొక్కరిపై ప్రభుత్వం రెండు కోట్ల వరకు ఖర్చు చేస్తుందని తెలిపారు. ఇంత ఖర్చు చేస్తున్నా ఉన్నవారికి కూడా సంక్షేమ పథకాలు దక్కుతున్నాయని, ఆ కారణంగా నిజమైన పేదలకు సంక్షేమ ఫలాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యక్తి పూర్తి వివరాలను ఆధారంగా చేసుకుని అనుసంధానం చేయాలని ప్రభుత్వానికి విన్నవించారు.

భూ సమస్య పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండల పరిధిలోని పెద్దబ్బీపురం గ్రామస్తుడు ఉచ కొండయ్య తండ్రి మాల కొండయ్య ప్రజాసమస్యల పరిష్కార వేదిక సందర్భంగా సోమవారం తహశీల్దార్‌కు భూ సమస్య పరిష్కరించాలని అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ మా నాన్న మాలకొండయ్యకు తాము ముగ్గురు కుమారులం అని, మా తాత ఉచ వెంకటసుబ్బయ్య పేరుతో ఉన్న 93-5 సర్వే నెంబర్లు ఉన్న 40 సెంట్లు మాగాణి అక్రమంగా తమ్ముడైన చిన్న కొండయ్య అక్రమంగా తన భార్య ఉచ బుజ్జమ్మ పేరుతో వన్ బి, అడంగల్ ఎక్కించుకున్నారని, ఆ తాత ఆస్తి మాకు వారసత్వం ప్రకారం హక్కు కలిగి ఉందని, తమ దగ్గర సంతకాలు ఏమీ లేకుండా అతను ఒక్కడే భూమిని కాల్ చేశాడని పత్రికా ముఖంగా వాపోయారు. కావున ఈ విషయాన్ని గమనించి స్థానిక తహశీల్దార్ ఆమె పేరుతో ఇచ్చిన వన్ బి, అడంగల్‌ను రద్దు పరచి, న్యాయం చేయవలసిందిగా వేడుకుంటున్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతులు

ప్రజాశక్తి-విడవలూరు : గ్రీవెన్స్‌లో సమస్యలు త్వరితగతిన పరిష్కరించడం జరుగుతుందని సోమవారం విడవలూరు మండల తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక గ్రీవెన్స్ అధికారులు పాల్గొని సంబంధిత అర్జీలను స్వీకరించారు వచ్చిన అర్జీలను ఆ శాఖ అధికారులు త్వరితగతిన పరిష్కరించడం జరుగుతుందని అన్నారు భూ సమస్యలు భూ సర్వేలు సమస్యలను వచ్చిన అర్జీలను సర్వే చేయించి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

హుండీ ఆదాయం లెక్కింపు

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం కొండ బిట్రగుంట గ్రామంలో కలిసి ఉన్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలకు సంబంధించిన హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎ.రాధాకృష్ణయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో పర్యవేక్షణాధికారిగా గండవరం గ్రూపు కార్యనిర్వాహణాధికారి కె.ఉమా బాయి, దేవస్థాన సిబ్బంది, హెడ్‌ఎప్ఎస్ బ్రహ్మం, కావలి బ్రాంచ్ మేనేజర్ ఎ.లక్ష్మి నారాయణ, బ్యాంకు సిబ్బందితో పాటు వివిధ సేవాసంఘ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యనిర్వాహణాధికారి రాధాకృష్ణయ్య మాట్లాడుతూ శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి 70రోజుల పాటు జరిగిన బ్రహ్మోత్సవాలలో భక్తులు మొక్కుబడితో వేసిన కానుకలు హుండీ ఆదాయం రూ.22,14,579 వచ్చిందని, 2024 సంవత్సర బ్రహ్మోత్సవాలలో రూ.16,39,801 వచ్చిందని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆటోలకు స్టిక్కర్లు ఉంటే చర్యలు

ప్రజాశక్తి-కోవూరు : మండలంలోని ఏ గ్రామంలోనైనా ఆటోలకు లౌడ్ స్పీకర్లు ఏర్పాటు చేసి తమ ఇష్టానుసారంగా పాటలు పెట్టి ఇబ్బందులు పెట్టే ఆటోలపై కోవూరు ఎస్ఐ రంగనాథ్ గౌడ్ సోమవారం ప్రత్యేక దృష్టి సారించారు. ఈ మేరకు ఆయన ఆటోలను పరిశీలించి స్పీకర్లు ఉన్న ఆటోలను గుర్తించి వాటిని తొలగించి ఆ స్పీకర్లు పనిచేయకుండా తగు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఆటో డ్రైవర్ తప్పనిసరిగా యూనిఫామ్ ధరించాలని కాకుండా లైసెన్సు కలిగి ఉండి ఆటోలో ఎటువంటి స్పీకర్లు ఏర్పాటు చేయకూడదని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

వృద్ధురాలిపై అత్యాచారయత్నం

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండల కేంద్రమైన వరికుంటపాడులో 85ఏళ్ల వృద్ధురాలిపై యువకుడు అత్యాచారయత్నానికి పాల్పడిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. ఆ సమయంలో వృద్ధురాలు కేకలు వేయడంతో బస్టాండ్ సమీపంలో ఉన్న కొందరు అక్కడికి చేరుకోవడంతో ఆ యువకుడు అక్కడి నుండి పరారయ్యాడు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు అందడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎం.రఘునాథ్ తెలిపారు.

దొంగలు హల్‌చల్..

- 11 సవర్ల బంగారం, రూ.లక్ష నగదు అపహరణ

ప్రజాశక్తి-వింజమూరు : మండల పరిధిలోని నందిగుంట గ్రామంలో సోమవారం షేక్ బిబి జాన్ ఇంట్లో దొంగలు ప్రవేశించి 11 సవర్ల బంగారం రూ.లక్ష నగదును తీసుకెళ్లిపోయిన ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం ఉదయం షేక్ బి బి జాన్ వైఫ్ ఆఫ్ ఖాదర్‌బాషా అనే మహిళ ఇంటి తలుపులు వేసి పక్కింటికి పనిమీద వెళ్లడం జరిగిందని అక్కడి నుండి వచ్చేలోపే గుర్తు తెలియని దుండగులు ఇంట్లో ప్రవేశించి 11 సవర్ల బంగారం, రూ.లక్ష నగదును తీసుకెళ్లారని ఆ మహిళ ఫిర్యాదు చేసిందన్నారు. ఫిర్యాదు తీసుకుని వెంటనే సంఘటన స్థలానికి కలిగిరి సిఐ వెంకటనారాయణ వింజమూరు ఎస్ఐ వీర ప్రతాప్ వెళ్లి ఆ ఇంటిలో పరిశీలించి వివరాలు సేకరించడానికి కేసు నమోదు చేసుకుని పరిశీలిస్తున్నామని తెలిపారు.

కొనసాగుతున్న ప్రజా చైతన్య యాత్రలు

మర్రిపాడులో..

ప్రజాశక్తి-మర్రిపాడు : ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం, రైతు సంఘాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నాయకులు మండలంలోని కృష్ణాపురం గ్రామంలో సోమవారం ప్రజా చైతన్య యాత్రను చేపట్టారు. ఈ మేరకు తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపిన అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎపి రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మూలి వెంగయ్య మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్‌తో పాటు అనేక రకాల వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజలపై వేసిన పనుల భారాలు, నిత్యావసర ధరలు, ల్యాండ్ టైటిల్ యాక్ట్ అనేక ప్రజా వ్యతిరేక విధానాలపై విసిగి వేశారిన ప్రజలు చంద్రబాబు పాలన ఉపయోగకరంగా ఉంటుందని భావించి కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది నెలల కాలంలో ప్రచార ఆర్భాటాలకే పాలనను పరిమితం చేశారని విమర్శించారు. సూపర్ సిక్స్ పథకాల అమలకు బడ్జెట్లో అరకొర నిధులు కేటాయించారని విమర్శించారు. మహిళా శక్తి నిరుద్యోగ భృతికి కేటాయింపులు లేవన్నారు. ఉచిత బస్సు ఊసే లేదని, తల్లికి వందనం అన్నదాత సుఖీభవ నిధుల్లో భారీ కోతలు విధించారని తెలిపారు. టిడిపి ప్రతి పక్షంలో ఉండగా స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించి, ఇప్పుడు స్మార్ట్ మీటర్లు బలవంతంగా బిగిస్తున్నారన్నారు. ట్రూ అప్ ఛార్జీలు విద్యుత్ ఛార్జీల భారాలను ప్రజలపై మోపారని తెలిపారు. మెట్ట ప్రాంతాలకు వరప్రసాదిని అని ఆయన సోమశిల హైలెవెల్ కెనాల్ పనులకు బడ్జెట్లో నిధులను కేటాయించి పనులను పూర్తి చేసి తాగు, సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. సారవంతమైన భూములు ఉన్న నీటి సదుపాయం లేక వలసలు వెళుతున్నారన్నారు. సూపర్ సిక్స్ పథకాలకు బడ్జెట్లో నిదుర కేటాయించి అమలు చేయాలన్నారు. విద్యుత్ ప్రూఫ్ ఛార్జీలు రద్దుచేసి స్మార్ట్ మీటర్లను ఉపసంహరించుకొని, అదానీ కంపెనీతో సెకీ ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలన్నారు. మండల కేంద్రంలోని జాతీయ రహదారి దక్షిణం వైపునున్న కాలనీలలో ఇప్పటికీ ప్రభుత్వ బోరు వసతి సౌకర్యం లేక పోవడంతో ప్రజలు నీటి కోసం అల్లాడుతున్నారన్నారు. ప్రజలకు మంచినీటి సౌకర్యం కల్పించి ప్రతి ఇంటికి కొళాయిల ద్వారా నీటిని సరుకులు చేయాలన్నారు. నిత్యావసర వస్తువుల ధరలను అదుపులోకి తీసుకొస్తామని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ధరల స్థిరీకరణకు గత ప్రభుత్వం కంటే రూ.5వేల కోట్లు కేటాయిస్తామని ఎన్నికల్లో చెప్పి రూ.300 కోట్లు కేటాయించడం దారుణమన్నారు. కార్పొరేట్ కంపెనీలకు 11 యేళ్లలో రూ.13లక్షల కోట్లను సబ్సిడీలు ఇచ్చి రాని బాకీల కింద రద్దు చేశారన్నారు. రైతులకు ఒక్కసారి రుణ విమోచన కల్పించాలని సిపిఎం పలుమార్లు విటమించుకున్న నిమ్మకు నీరెత్తినట్లు ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. ప్రజలు రైతులపై ప్రభుత్వం సవతి తల్లిప్రేమ చూపిస్తుందని విమర్శించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎస్‌డి రహంతుల్లా, సిఐటియు మండల కార్యదర్శి బత్తల రత్నయ్య, సీనియర్ నాయకులు మునగాల సూర్యనారాయణ, ప్రభాకర్ పాల్గొన్నారు.

తోటపల్లిగూడూరులో..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : మండలంలోని ఇస్కపాలెం గ్రామంలో సోమవారం సిపిఎం నాయకులు ప్రజా చైతన్య యాత్ర నిర్వహించారు. శాఖ కార్యదర్శి బండి శౌరి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఎం ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రజా చైతన్య యాత్రలను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య పిలుపునిచ్చారు. ఇస్కపాలెం గ్రామంలో రెండోరోజు ప్రజా చైతన్య యాత్రను ఆయన ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10నెలల అవుతున్న ఇప్పటివరకు ఎన్నికల హామీలను నెరవేర్చలేదని విమర్శిం చారు. ముఖ్యంగా రైతులకు గిట్టుబాటు ధర కల్పించక పోవడంతో తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు రైతులు పంట కోసుకొని కళ్ళాల్లో ధాన్యం పెట్టుకుని ఉంటే, కొనుగోలు కేంద్రాలు నుండి ప్రభుత్వం ఒక్క గింజ కూడా ధాన్యం కొనుగోలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపిం చారు. మిల్లర్లు, దళారులు రైతులను దోచుకుంటున్నారని రూ.2వేల నుండి రూ.3వేల వరకు తగ్గించి కొంటున్నారన్నారు. గత ప్రభుత్వం విధానాలను వల్ల ఈ పరిస్థితులు వచ్చిందని తమ అసమర్థతను వారిపైనే నెట్టి వేస్తూన్నారన్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ప్రకటించిన ఏ ఒక్క పథకం కూడా అమలు కాలేదన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పచ్చా మధు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని కేరళ తరహాలో రూ.600 కూలీ 200 రోజులు పని దినాలు కల్పించాల ని, రైతులకు పెట్టుబడి సాయం రూ.20 వేలు టిడిపి ప్రభుత్వం ఎన్నికల హామీల భాగంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలపై కరపత్రాలు పంచుతూ ఇస్క పాలెం గ్రామంలో ప్రచారం చేశారు. కార్యక్ర మంలో మండల కమిటీ సభ్యులు ఇనమాల కొండయ్య, మోచర్ల రాదయ్య, వేగూరు వెంకయ్య, కాల్తిరెడ్డి రమణమ్మ, కందిపాటి రమణమ్మ, ఎస్‌కె.అజ్మా, వీరయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ప్రజా సమస్యలపై ప్రజా చైతన్య యాత్ర 9వ రోజు సోమవారం కావలి పట్టణంలోని 19, 22వ వార్డుల సచివాలయ అడ్మిన్ లక్ష్మణరావుకు సమస్యల పరిష్కారానికి అర్జీ అందజేశారు. అనంతరం సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, ప్రజా చైతన్య యాత్ర ద్వారా ప్రజలు అనేక


కావలిలో..

సమస్యలు సిపిఎం నాయకులకు తెలిపారన్నారు. కరెంటు బిల్లులు సగానికి సగంపైన వచ్చాయని ఇంటి బిల్లులు ఎక్కువ వచ్చాయని నీటి బిల్లులు మూడు నాలుగు సంవత్సరాలకి ఒకేసారి రూ.1000 నుంచి రూ.5వేల వరకు కట్టాలని చెబుతున్నారని ఈ బిల్లులు ప్రజలు కట్టాలంటే అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుందని ప్రజలపై భారాలు మోపే విధానాలను ప్రభుత్వం మానుకోవాలని అర్హులైన వారు రేషన్ కార్డులు పెన్షన్లు ఇళ్ల స్థలాల కోసం ఇంకా ఎదురు చూస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు వై.కృష్ణ మోహన్, బి.కిష్టయ్య, జి.మధుసూదన్ రావు, కె.చెన్నయ్య, పి.శ్రీను, రమణయ్య పాల్గొన్నారు.

బుచ్చిలో..

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఎం ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రజా చైతన్య యాత్రలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ముత్యాల గురునాథం పిలుపునిచ్చారు. బుచ్చిరెడ్డిపాళెం పార్క్ సెంటర్లో యాత్రలను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలల అవుతున్న ఇప్పటివరకు ఎన్నికల హామీలను నెరవేర్చలేదని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించక పోవడంతో తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ఒకవైపు రైతులు పంట కోసుకొని కళ్ళాల్లో ధాన్యం పెట్టుకుని ఉంటే, కొనుగోలు కేంద్రాలు నుండి ప్రభుత్వం ఒక్క గింజ కూడా ధాన్యం కొనుగోలు చేయకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. మిల్లర్లు, దళారులు రైతులను దోచుకుంటున్నారని రూ.2వేల నుండి రూ.3వేల వరకు తగ్గించి కొంటున్నారన్నారు. గత ప్రభుత్వం విధానాలను వల్ల ఈ పరిస్థితులు వచ్చిందని తమ అసమర్థతను వారిపైనే నేర్పుతున్నారు. కూటమి ప్రభుత్వం ప్రకటించిన ఏ ఒక్క పథకం కూడా అమలు కాలేదన్నారు. మహిళలు, నిరుద్యోగులు, వృద్ధులు, వికలాంగులు కోటి ఆశలతో ప్రభుత్వం వైపు చూస్తున్నారు. కూటమి ప్రభుత్వం ప్రజా పాలన గాలికి వదిలేసి వైసిపి పాలనలో విధ్వంసంపైన మాటలు చెబుతున్నారన్నారు. మండల కార్యదర్శి గండవరం శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలకు ఇస్తామన్న ఉచిత బస్సు ప్రయాణం నెలకు ఒక్కొక్కరికి రూ.1500, విద్యార్థులకు ఇస్తామన్న విద్యా దీవెన, రైతు భరోసా కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. పవన్‌కళ్యాణ్ ప్రజాపాలన గాలికి వదిలేసి ఆయన బిజెపి సిద్ధాంతాలను ప్రచారంలో తీసుకొని పోయేదానికి ప్రయత్నించడం విచారకరమన్నారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి చల్లకొలుసు మల్లికార్జున, పట్టణ అధ్యక్షులు పోతంశెట్టి శ్రీనివాసులు, సిపిఎం నాయకులు పుత్తైటి మల్లికార్జున, తంబి రమణయ్య, మద్దిశెట్టి సురేష్, గరికిపాటి సురేష్, షేక్ జానిబాష, షేక్ మునీర్ అహ్మద్, షేక్ ఖాదర్ భాషా, సిపిఎం, సిఐటియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అనంతసాగరంలో..

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలో ఉండే గిరిజనుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్రను డాక్టర్ సుబ్బారాయుడు ఎర్ర జెండాను ఊపి ప్రారంభిం చారు. ఈ గిరిజన ప్రజా చైతన్య యాత్ర అనంతసాగరం గిరిజన కాలనీ నుండి మొదలై ముస్తాపురం, పాతాళపల్లి, సోమశిల, పడమటి కంభంపాడు, యకర్లపాడు, అగ్రహారం, చిలకలమర్రి, కామిరెడ్డిపాడు, గౌరవరం, సంజీవనగరం గ్రామాల్లో ఉండే గిరిజన కాలనీలో ప్రజా చైతన్య యాత్ర బృందం వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి అన్వర్‌బాషా మాట్లాడుతూ మండలంలో ఉండే గిరిజనులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారన్నారు. సోమశిల గిరిజన కాలనీలో మంచినీళ్ళు రావడంలేదని సోమశిల ప్రాజెక్టుకు పక్కనే ఉన్న కాలనిలో నీళ్ళు లేక అల్లాడుతున్నారని తెలిపారు. అలాగే చాలా గిరిజన కాలని లోని ఇల్లు కూలిపోయే స్థితిలో ఉన్నాయని, పడమటి కంబంపాడు గిరిజనులు ఇంకా తాటాకు గుడిసెలో కంప చెట్ల మధ్య నివసిస్తున్నారని, వారికి కాలనీ ఇళ్లు మంజూరు చేసి పక్క ఇల్లు నిర్మించి ఇవ్వాలి అన్నారు. శ్మశాన స్థలం లేక చనిపోయిన వారిని పుడుచుకోవడానికి స్థలాలు లేవని గిరిజనులకు స్మశాన స్థలాలు కేటాయించాలన్నారు. కాలనీలో విద్యుత్ స్థంభాలు వేసి వీధిలైట్లు ఏర్పాటు చేయాలన్నారు. ఉపాధి హామీ పనులకు వెళ్లడానికి జాబ్ కార్డులు చేసి ఇవ్వాలని అన్నారు. ఎస్‌టి సబ్ ప్లాన్ నిధులను గిరిజన కాలనీలో ఖర్చు పెట్టి మండలంలో ఉండే గిరిజనులను అభివృద్ధి చేయాలన్నారు, ఎస్‌టి కార్పొరేషన్ ద్వారా లోన్లు మంజూరు చేసి గిరిజనుల ఆర్థిక అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కొత్త రేషన్ కార్డులు, పించన్లు, ఇంటి స్థలాలు, సాగు భూములు ఇవ్వాలన్నారు. ఆధార్ కార్డుల కోసం డేటాఫ్ బర్త్ సర్టిఫికెట్‌లు ఇవ్వాలన్నారు. గిరిజనుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మార్చి 24వ తేదీ సోమవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో మండలంలో ఉండే గిరిజనులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం అనంతసాగరం గిరిజన శాఖ కార్యదర్శి వెంకటేష్, రవి, అంకయ్య, వెంగయ్య, పెంచల నరసింహులు, లక్ష్మయ్య, సూరయ్య, ప్రభాకర్, పెంచలయ్య, చిన్న అంకయ్య, మణి, తదితరులు పాల్గొన్నారు.

అల్లూరులో..

ప్రజాశక్తి-అల్లూరు : మండల పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం చేపట్టిన ప్రజా చైతన్య యాత్రలు సోమవారం సిపిఎం నాయకులు ఇంటింటికీ వెళ్లి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మండల కమిటీ సభ్యులు రమేష్ మాట్లాడుతూ చైతన్యయాత్ర ప్రజా సమస్యల పరిష్కారానికి మార్గమని తెలిపారు. టిడిపి కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు అనేక హామీలు ఇచ్చిందని, ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు పూర్తయినప్పటికీ సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. 26వ తేదీ అల్లూరు మండల కేంద్రంలో జరిగే ధర్నాకు అర్జీలతో ప్రజలు కదలి రావాలని కోరారు. కార్యక్రమంలో వంటేరు సుధాకర్, సల్ల మాల్యాద్రి, మంద మహేష్, గొల్లపల్లి వెంకటేశ్వర్లు, షేక్.రషీద్, పాటి భాస్కర్ పాల్గొన్నారు.

కోవూరులో..

ప్రజాశక్తి-కోవూరు : గ్రామాల్లో పేరుకు పోయిన సమస్యలను పరిష్కరించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గండవరపు శేషయ్య కోరారు. సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ప్రజా చైతన్య యాత్రలో కోవూరు మండలంలో పంచాయతీల్లో వచ్చిన పలు సమస్యలను పరిష్కరించాలని సిపిఎం కార్యాయలం వద్ద ధర్నా చేపట్టారు. ఆ గండవరపు శేషయ్య మాట్లాడుతూ ప్రతీ సోమవారం గ్రీవెన్స్ సెల్‌లో వచ్చిన సమస్యలను పరిష్కరిస్తామని అధికారులు, ప్రభుత్వం చెబుతున్న నిధుల్లేక అనేకమైన సమస్యలు గ్రామాలల్లో దిష్టివేశాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజా సమస్యలు గుర్తించినవి వెంటనే పరిష్కరించాలని కోరారు. అయితే గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో భాగమైన సుగర్ ఫ్యాక్టరీ కార్మికుల బకాయిలు ఇంతవరకు చెలించలేదని, పాటూరు - యల్లాయపాలెం రోడ్డు నిర్మాణం జరగలేదన్నారు. పడుగుపాడు సొసైటీ ద్వారా నిర్మించిన గోదాములు వద్ద ధాన్యం అరబోసుకొనే కల్లాలు లేకపోవడం వల్ల ప్రభుత్వ నిర్ణయించిన మద్దతు రేటు అందడం లేదని మద్దతు రేటు కొరకు ప్రతి రైస్ మిల్లు పుట్టికి 30 కేజీలు అదనంగా రైతులు నుండీ తీసుకొంటున్నారు. నియోజకవర్గానికి రహదారిగా సాలుచింతల నుండి కోవూరు వరకు డబుల్ రోడ్డు నిర్మించాలన్నారు. పీటర్ కాలువ, బాపన కాలువ, పూడిక లేక దోమల కేంద్రాలుగా మారాయని డ్రయినేజీ కాలువ మార్చాలని గ్రామ పంచాయతీల్లో శ్మశానాలకు స్థలాలు కేటాయించాలని కోరారు. స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో సర్దార్ అఫ్రోజ్, పెద్దబ్బయ్య, సురేష్, బాబు, శ్రీనివాసులు, సురేంద్ర, వెంకటరమణయ్య, వెంకటేశ్వర్లు, చాన్‌భాషా, ఫాతిమా, చిన్నమ్మ, హరి, యస్దాని తదితరులున్నారు.

ఆలయ ఇఒపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-బిట్రగుంట : శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో పనిచేస్తున్న ఇఒ రాధాకృష్ణపై చర్యలు తీసుకోవాలని కొండ బిట్రగుంట టిడిపి సీనియర్ నాయకులు విజయ్ యాదవ్ పేర్కొన్నారు. శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలలో రథం ఘటనపై ఇఒ అలసత్వానికి నిరసనగా సోమవారం దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ జనార్థన్‌రెడ్డికి వినతిపత్రాన్ని కొండ బిట్రగుంట గ్రామస్తులు అందజేశారు. ఈ సందర్భంగా విజయ్ యాదవ్ మాట్లాడుతూ శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఇఒగా పనిచేస్తున్న రాధాకృష్ణ అహంకార ధోరణిగా వ్యవహరిస్తున్నాడని, నూతనంగా సిద్ధం చేసిన రథాన్ని ట్రైలర్ వేయకుండా బ్రహ్మోత్సవాల్లో దేవుడిని ఊరేగించేందుకు ముందుకు తీయడంతో రథం వంగిపోయిందని తెలిపారు. 2023వ సంవత్సరంలో బ్రహ్మోత్సవాల్లో పాత బిట్రగుంట వద్ద రథం ఒరిగిన విషయం తెలిసి నిర్లక్ష్యంగా అహంకారంగా ఎవరి సలహాలు తీసుకోకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాడని తెలిపారు. ఇఒ సోదరుడు తులసిరామ్ కొండపైన పెత్తనం చేస్తూ వసూలు పాల్పడుతున్నాడని అతనిపై కూడా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారని తెలిపారు.

బ్రిడ్జి నిర్మించాలని కలెక్టర్‌కు వినతి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట
2021వ సంవత్సరంలో వచ్చిన వరదల కారణంగా గంగపట్నం - పల్లిపాలెం వద్ద కూలి పోయిన బ్రిడ్జికి వెంటనే నిధులు కేటాయించి నిర్మించాలని సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ ఆనంద్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు టివివి ప్రసాద్ మాట్లాడుతూ పల్లిపాలెం వంతెన కూలిపోవడం వల్ల ఆ ప్రాంతంలో నివసిస్తున్న సుమారు 600 మత్స్యకార కుటుంబాలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. 2023వ సంవత్సరం జూలైలో అప్పటి జిల్లా కలెక్టర్ హరినారాయణ రూ.9కోట్ల 89లక్షలను ఈ బ్రిడ్జి నిర్మాణం కోసం మంజూరు చేసిన పనులు ప్రారంభం కాకపోవడం విచారకరమన్నారు. వంతెన కూలి పోవడం వల్ల ఆ ప్రాంతంలో నివసిస్తున్న మత్స్యకార

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కుటుంబాలు వేటకు పోలేక ఉపాధి పోయిందన్నారు. గ్రామంలో ఎవరైనా చనిపోతే వారిని చిన్న చిన్న ఆ దబ్బలపై ఉప్పుటేరు దాటించి శ్మశానానికి తీసుకొని పోవాల్సి వస్తుందని ఆవేదన చెందారు. తక్షణం ఈ బ్రిడ్జి నిర్మాణంకి కలెక్టర్ చొరవ తీసుకొని నిధులు మంజూరయ్యే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మైపాటి కోటేశ్వరరావు, గంగపట్నం శాఖ కార్యదర్శి వెన్నువేణు, సిపిఎం సీనియర్ నాయకులు ఖాదర్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

నేడు కులవృత్తిదారులకు అవగాహన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆదరణ-3 పథకానికి సంబంధించి బిసి సామాజిక వర్గంలోని వివిధ సంప్రదాయక కులవృత్తులను చేపడుతున్న కులాలకు సంబంధించిన నాయకులు, పెద్దలు మొదలైన వారితో అవగాహన కార్యక్రమం ఎంపిడిఒ కార్యాలయంలో మంగళవారం 3 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్ తెలిపారు. సదరు సమావేశానికి సాంప్రదాయ కుల వృత్తులకు సంబంధించిన ప్రజల, వారికి అవసరమైన పరికరాలు మొదలైన వివరాలను వారితో చర్చించి సమావేశంలో వ్యక్తపరచిన అభిప్రాయాలను బిసి సంక్షేమశాఖ అధికారులకు తెలియ పరచాలన్నారు. అందరూ హాజరు కావాలని కోరారు.

ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు ప్రారంభం

ఆత్మకూరులో...

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్
ఆత్మకూరు పట్టణ పరిధిలోని 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. పట్టణంలో 6 పరీక్ష కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ 6 పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు 9 గంటలకు పరీక్ష కేంద్రాలకు హాజరయ్యారు. గవర్నమెంట్ హైస్కూల్లో మొత్తం 160 మందికి గానూ 158మంది హాజరయ్యారు. ఇద్దరు గైర్హాజరయ్యారు. బాలికొన్నత పాఠశాలలో 72మంది విద్యార్థులకు 72మంది హాజరయ్యారు. సెయింట్ మేరీ స్కూల్లో 156మంది విద్యార్థులకు గానూ 155మంది హాజరు కాగా, ఒక్కరు గైర్హాజర య్యారు. శ్రీ చైతన్య స్కూలు 159 మంది విద్యార్థులకు గాను 157మంది హాజరు కాగా ఇద్దరు గైర్హాజరయ్యారు. శ్రీనివాస స్కూల్లో 126 మందికి గాను 124 మంది హాజరయ్యారు. ఇద్దరూ గైర్హాజరయ్యారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 132 మందికి గాను 132 మంది హాజరయ్యారు. పరీక్షల సమయంలో కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి నట్లు సిఐ గంగాధర్ తెలిపారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : పదో తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొదటి రోజు రెండు పరీక్ష కేంద్రాలలో 278 మంది విద్యార్థులకు గాను 275 మంది విద్యార్థులు హాజరుకాగా ముగ్గురు గైర్హాజరయ్యారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు పరీక్ష కేంద్రంలో అన్ని ఏర్పాట్లను చేశారు. మండల తహశీల్దారు అనిల్ కుమార్ యాదవ్ ఎంపిడిఒ నాగేశ్వర ప్రసాద్, ఎస్ఐ శ్రీనివాసరావు కేంద్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. కేంద్రాల వద్ద 144సెక్షన్ విధించారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : ఎఎస్‌పేట మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎపి మోడల్ స్కూల్‌లో రెండు సెంటర్లలో పదో తరగతి పరీక్షలు సోమవారం మొదలయ్యాయని ఎంఇఒ-2 సాయిప్రసాద్ తెలియజేశారు. ఎపి మోడల్ స్కూల్‌లో జరిగిన సెంటర్‌లో 144 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 140 మంది మాత్రమే హాజరై, నలుగురు విద్యార్థులు పరీక్షకు గైర్హాజరయ్యారని తెలిపారు. అంతేకాకుండా ఈ పరీక్ష కేంద్రాల వద్ద ఎస్ఐ సైదులు 144 సెక్షన్ విధించి, విద్యార్థులకు ఎలాంటి ఆటంకం లేకుండా కేంద్ర సమీపంలో ఎవరూ రాకుండా ఆదేశాలు జారీ చేశారన్నారు.

ప్రజాశక్తి-కోవూరు : మండలంలోని ఐదు పరీక్షా కేంద్రాల్లో సోమవారం 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. పదవ తరగతి పరీక్షలు ప్రారంభం రోజు కావడంతో అన్ని కేంద్రాల వద్ద విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రుల హడావుడి కూడా ఎక్కువగా కానవచ్చింది. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద కోవూరు ఎస్ఐ రంగనాథ్ గౌడ్, పోలీసులు గట్టి బందోబస్తు చేపట్టారు.

ప్రజాశక్తి-విడవలూరు : మండల పరిధిలోని వావిళ్ల, విడవలూరు జెడ్‌పి హైస్కూళ్లలో పదో తరగతి పరీక్షలు పగడ్బందీగా నిర్వహించడం జరిగిందని ఎంఇఒ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షలకు 174 మంది విద్యార్థులకు గాను ఐదు మంది గైహాజరయ్యారని ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా విద్యార్థులకు అనే సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండల కేంద్రమైన వరికుంటపాడు పరీక్షా కేంద్రంలో వరికుంటపాడు జడదేవి, కాకల్లువారిపల్లి, తిమ్మారెడ్డిపల్లి, తూర్పురొంపిదల్ల పాఠశాలలకు చెందిన 160 మంది పరీక్షకు హాజరయ్యారు. తొలిరోజు ప్రశాంతంగా జరిగాయి. విరువూరు పెద్దిరెడ్డిపల్లి కొండాయపాలెం పాఠశాలలకు చెందిన విద్యార్థులు 77మంది, గండిపాలెం రెసిడెన్సి స్కూల్లో పరీక్షకు హాజరయ్యారు.

ప్రజాశక్తి బిట్రగుంట : బోగోలు మండలంలో పదవ తరగతి విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన మూడు పరీక్ష కేంద్రాలలో మొదటిరోజు ప్రథమ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. సోమవారం ఉదయం 9:30 గంటలకు పరీక్ష ప్రారంభం కానుండగా విద్యార్థులు 9 గంటలకే పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. మొత్తం 458 మంది విద్యార్థులకు 446 మంది విద్యార్థులు హాజరయ్యారని 12 గైరాజరయ్యారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎస్ఐ బొజ్జ నాయక్ ఆధ్వర్యంలో 144 సెక్షన్ విధించి పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

ప్రజాశక్తి-సంగం : స్థానిక జెడ్‌పి హై స్కూల్, గురుకుల పాఠశాలలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. రెండు పరీక్షా కేంద్రాలలో 470 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ వేమారెడ్డి, ఎస్ఐ రాజేష్ 144 సెక్షన్ అమలు చేసి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

రూ.30వేలు నగదు వితరణ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్
ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల మృతి చెందిన 3 కుటుంబాల సభ్యులకు శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ అధినేత, నిత్యాన్నదాత కంచి పరమేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో ఒక్కొక్కరికి రూ.10వేల వంతున మొత్తం రూ.30 వేలు నగదును వితరణ చేశారు. ఆత్మకూరు పట్టణంలో నిత్యన్నదాత కంచి పరమేశ్వర రెడ్డి వారి కుటుంబాలను పరామర్శించి వారికి దాతృత్వం చేశారు. ఈ సందర్భంగా లబ్ధి పొందిన కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఎందరో మాలాంటి పేదవారి ఆకలిని తీరుస్తూ తమలాంటి వారికి రూ.10వేలు వంతున దాతృత్వం చేసిన నిత్యన్నదాత కంచి పరమేశ్వర రెడ్డికి తమ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఆర్థిక ఇబ్బందులతో అల్లాడుతూ బతుకు జీవనం గడుపుతుంటే తానున్నానంటూ చేస్తున్న ఆర్థికసాయాన్ని జీవితకాలం గుర్తుపెట్టుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

సిసి కెమెరాలు ఏర్పాటు

ప్రజాశక్తి-సంగం : మండలం సిద్దీపురం వద్ద జాతీయ రహదారిపై సోమవారం ఎస్ఐ రాజేష్ నాలుగు సిసి కెమెరాలను ఏర్పాటు చేశారు. గ్రామానికి చెందిన దాత సూరా శ్రీనివాసులు రెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను సిఐ వేమారెడ్డి పర్యవేక్షించారు. దొంగతనాల నివారణకు, రోడ్డు ప్రమాదాల మండలం మొత్తం సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్ఐ రాజేష్ తెలిపారు.

In The Court of The 1 st Addl. Senior Civil Judge : Nellore
I.P.No. 66/2024
Between :
Elaganuru Penchalaiah Petitioner
Vs
1. Ingilala. Kalpana
2. P. Subhashini
3. S. Srinivasulu
4. SK. Riyaz
5. V. Prasad
6. HERO FINCORP LIMITED, MOHAN CO-OPERATIVE INDUSTRIAL OFFICE, A-44, NEAR MOHAN ESTATE, METRO STATION, MATHURA ROAD, NEW DELHI-PIN-110044
7. DBS BANK, 6-3-1109/1/P/G1/Ground Floor, Jewel Pawani Tower, Somijiguda, Raj Bhavan Road, Hyderabad, Telengana-500082.
8. DMI FINANCE Pvt LTD., Express Building, 4th floor, 9-10, Bahadur Shah Zafar Marg, New Delhi-PIN 110002.
9. Aditya Birla Capital Limited, One World Centre, Tower 1, 18th Floor, Jupiter Mill Compound, 841, S B Marg, Elphinstone Road, Mumbai - 400013.
10. Moneyview, 3rd Floor, Survey No. 17, 1A, Outer Ring Rd, Kadubeesanahalli, Bellandur, Bengaluru, Karnataka 560087 - Respondents

జనరల్ నోటీసు
పై నెంబరున పిటిషనరు తనని ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుతూ పై వారికోర్టులో **I.P. No. 66/2024** పిటిషన్ దాఖలు చేసియున్నందున పిటిషన్‌లో ఎవ్వరికైనను ఎలాంటి ఆక్షేపణలు ఉన్న యెడల **తేది: 18-3-2025** న వాయిదా ఉన్నది. ఆరోజు **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపు కొనవలసింది యావన్మందికి తెలియజేయడమైనది.
ఎ.భానుప్రకాష్, బి.కాం., ఎల్.ఎల్.బి.,
పిటిషనర్ తరపు అడ్వకేట్, నెల్లూరు.